

పెద్ద కథ ప్రారంభం:

**రంగు రంగుల విద్యుద్దీపాల వెలుగులో హైదరాబాద్ నగరం రత్నాభరణాలు ధరించి, టెక్నికలర్ నైలాన్ వస్త్రాలలో ప్రియుడి కోసం ఎదురు చూస్తున్న ప్రౌఢ నాయికలా ఉన్నది.**

ఎముకల్ని కొరికే చలి.

హైదరాబాద్‌లో చలికాలంలోనే ఎక్కువ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతూ ఉండేవి. ముషాయిరాలు దాదాపు ఎక్కడో ఒక చోట రోజూ జరుగుతూనే ఉండేవి ఒక కాలంలో. ఈనాడు అంత విరివిగా కాకపోయినా, సాంస్కృతిక కార్యక్రమాలు ఎక్కువగానే జరుగుతూ ఉంటాయి.

ఇక బార్స్ సంగతి అడగనే అక్కర్లేదు. చలి కాలంలో బార్లు కిక్కిరిసి ఉంటాయి. క్లబ్బుల విషయం ఇక చెప్పనే అక్కర్లేదు. శరీరం పైన వెచ్చదనం కలిగించే ఉన్ని దుస్తులు శరీరం లోపల వేడి కలిగించేందుకు హాట్ డ్రింక్స్ కలిగినవాళ్ళకు చలికాలం అంత సుఖకరమైన కాలం మరొకటి లేదు అంటుంటారు.

ఒక తెల్లటి కొత్త ఫియట్ కారు సర్రున దూసుకుపోతూ ఒక్కసారిగా వెనక్కూ ముందుగా ఊగి ఆగిపోయింది 'కీచ్' మంటూ కారు సడన్‌బ్రేక్ వెయ్యడంతో. జలదీప్ బార్ ముందు ఆగింది.

# హాసీనా

## వాసిరెడ్డి సీతాదేవి

కారులోనుంచి పొడవాటి యువకుడు దిగాడు. గబగబా ముందుకు వెళ్ళాడు. బార్ ముందు ఇద్దరు బేరర్స్ ఒకతనితో తగాదా పడుతున్నారు. అతన్ని బలవంతంగా రోడ్డు మీదకు నెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. అతని పక్కన మరొక వ్యక్తి కూడా ఉన్నాడు. అతను ముద్దముద్దగా మాట్లాడుతున్నాడు.

"ఏయ్! ఏమిటది? ఎందుకు వాళ్ళను అలా."

" సర్ ! వీళ్ళిద్దరూ బార్‌లో బాగా తాగారుసర్. తాగినవాళ్ళు పోవచ్చా? ఆడవాళ్ళను అల్లరి పెడ్తున్నారు."

" అది నా పెళ్ళాం—నా ఇష్టం " ముద్దముద్దగా అన్నాడు ఇద్దరిలో ఒకడు. హోటల్ నౌకర్లు లోపలకు వెళ్ళిపోయారు.

" నువ్వు నువ్వు రమేశ్ వుగదూ ?"

" అవును నీకెట్లా..." తలెత్తి కళ్ళు చిట్లిస్తూ చూసి " నువ్వు పీ పీ "

" పీయూష్‌ను " అన్నాడు కారులో నుంచి దిగిన యువకుడు.

" వీడు నా ఫ్రెండు సుబ్బారావు. లోపల నా పెళ్ళాం."

"ఏ పెళ్ళాం?" తీవ్రంగా ఉంది పీయూష్ కంఠం.

" నా మొదటి పెళ్ళాం. అది యిక్కడ ఏం చేస్తుందో?"

"ఏం చేస్తుందేమిటి?"

" పడుపు వృత్తి చేసి బ్రతుకుతోంది." రమేశ్ మత్తు చాలా వరకు వదిలిపోయింది.

" చాలా మంచి పనిచేస్తోంది." అన్నాడు పీయూష్ కసిగా.

రమేశ్ మత్తు పూర్తిగా దిగిపోయింది.

"ఏమిటి నువ్వంటున్నది?"

" నీలాంటి మొగుడ్ని కట్టుకున్న స్త్రీకి అంతకంటే మార్గం ఏముంటుంది? ఆమె పిరికితనంతో చచ్చిపోలేదు. అందుకు సంతోషిస్తున్నాను."

" దాంతో నీకూ...."

" అవును ఆమెతో నాకు సంబంధం ఉంది."

" యూరోగ్ " రమేశ్ చెయ్యి గాలిలోకి లేచింది. అక్కడే ఆగిపోయింది.

" ముందా చెయ్యి దించు. " గద్దించాడు పీయూష్. చెయ్యి దాచాడు రమేశ్.

" వెళ్ళిపో! ఒక్క క్షణం ఇక్కడున్నా నీ ప్రాణం తీస్తాను."

"ఒరేయ్ పీయూష్. నేను నీకు ప్రాణ స్నేహితుణ్నిరా. నాకు సహాయం చెయ్యి. నా పెళ్ళాం వాడెవడితోనో కూర్చుని తాగుతోంది. నువ్వెవరివో నాకు తెలియదన్నది."

"నీ తాగిన కళ్ళకు...."

"కాదు. అది నా పెళ్ళామే. మణి. మణిమాల."


"కావచ్చు. ఆమెను ఇంట్లో నుంచి...."

"నేను వెళ్ళగొట్టలేదు. అదే కొవ్వెక్కి వెళ్ళిపోయింది."

"కాదు. నీలాంటి పశువుతో కాపురం చెయ్యలేక వెళ్ళిపోయింది."

రమేష్ పీయూష్ ముఖంలోకి చూసాడు.

"మళ్ళీ పెళ్ళి కూడా చేసుకున్నావు."



"అయినా అది నా పెళ్ళామే. నా పెళ్ళాం ఇలా బరి తెగించి...."

"ఇంకాసేపు ఇలాగే వాగితే పోలీసుల్ని పిలవాల్సివుంటుంది."

"రారా! బాబూ పోదాం. ఎవర్నో పట్టుకొని

నీ పెళ్ళాం అంటున్నావు. దేహసుద్ది జరక్క ముందే పద.'' అన్నాడు సుబ్బారావు.

''నిజంరా అది....''

''అయితే నువ్వు ఇక్కడే వుండు. నేను వెళ్తున్నాను.'' అంటూ ముందు కెళ్ళి ఆటో ఆపాడు సుబ్బారావు.

''ఒరేయ్! సుబ్బారావ్! వుండు! నేనూ వస్తా!'' అంటూ గబగబా ఆటో దగ్గిరకు వెళ్ళాడు రమేశ్.

ఇద్దరూ ఆటో ఎక్కారు ఆటో కదిలింది. పీయూష్ ఆలోచిస్తూ నిలబడ్డాడు. స్ప్రింగ్ డోర్ తెరుచుకొని ఇద్దరు యువకులూ, ఒక యువతీ బయటికి వచ్చారు.

పీయుష్ ఆ యువతి ముఖంలోకి పరిశీలనగా చూసాడు. ఆమె విలాసంగా చూసి, మెత్తగా నవ్వింది. ముగ్గురూ నల్ల అంబాసిడర్ ఎక్కి వెళ్ళిపోయారు.

ఈమె.... ఈమె.... మణిమాలా.

కాదు. ఈమె కళ్ళు.... ఆ చూపులు మగ వాళ్ళకు వెర్రి పుట్టించేలా వున్నాయి. ఈమె నవ్వులో ఆహ్వానం వుంది. లిప్‌స్టిక్ వేసిన ఈమె... ఈమె పెదవులు యువర క్తంతో తడిసినట్లుగా వున్నాయి. కాదు ఈమె మణిమాల కాదు. ఆమె చూపుల్లో వెన్నెల్లోని చల్లదనం, ఆమె నవ్వులోని అనిర్వచనీయమైన ఆత్మీయత...ఆమె ఈమె కాదు.

ఈమెను చూసే తాగిన మత్తులో తన భార్యగా భావించి వుంటాడు రమేశ్.

మాల బార్‌లో వుండటం ఏమిటి?

ఏమైందో?

ఆలోచిస్తూ కారు దగ్గరకు నడిచాడు పీయూష్. లాక్ తెరవబోతూ ఓక్షణం ఆగాడు.

ఆమె లోపల వుందేమో?

ఒక్కసారి పోయి చూస్తే?

చరచరా బార్‌కేసి నడిచాడు. స్ప్రింగ్ డోర్ తెరిచాడు. డిమ్‌గా వున్న వెలుగులో అతని కళ్ళకు మనుషులూ, వస్తువులూ కొద్ది క్షణాలు అలికినట్టుగా కన్పించాయి.

బేరర్ పీయూష్ దగ్గరకు వచ్చి విష్ చేసి ఒక ఖాళీ బల్లకేసి నడిచాడు. పీయూష్ బేరర్‌ను అనుసరించాడు.

ఖాళీగా వున్న బల్లముందు కూర్చున్నాడు.

బీర్‌కూ, చిప్స్‌కూ ఆర్డర్ ఇచ్చాడు.

అతనికి ఇలాంటి బార్స్‌కు వచ్చే అలవాటు లేదు. ఎప్పుడైనా క్లబ్బుకు మాత్రం వెళ్తూఉంటాడు. బీర్ తప్ప మరే డ్రింకూ తీసుకోడు.

స్నేహితులు అతన్ని 'చంటబ్బాయ్' అంటూ గేలిచేస్తుంటారు.

పాశ్చాత్య సంగీతం అలవోకగా విన్పిస్తూ, మత్తుగా వున్న వాతావరణంలో ఉద్రిక్తతను నింపుతోంది.

పీయూష్ బీర్ సిప్ చేస్తూ అందర్నీ పరికించి చూడసాగాడు. అందరూ ఎవరిలోకంలో వారు వున్నారు. అనుకోకుండా పీయూష్ చూపులు ఓ యువతి వీపుమీద నిలిచిపోయాయి. ఆ మెడ, ఆ వీపు ఆమే–సందేహం లేదు.

మాల ఇంతగా మారిపోయిందా? కాదు. మనిషిని పోలిన మనుషులుంటారు. పైగా ఆమెను వెనక నుంచి చూసి మాలగా భ్రమ పడుతున్నాడు. చాలామంది ఆడవాళ్ళు వెనక నుంచి చూస్తే ఒకటిగానే కన్పిస్తారు.

మళ్ళీ పరిశీలనగా చూడటానికి ప్రయత్నించాడు. నెత్తిమీద ముంజకాయను గుర్తు చేసే ముడి. ముడిలో నుంచి వేలాడుతున్న బంగారు పిన్ను



## వనిత మాటల కొలువు–101

**సరైన సమాధానం :**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| తు | ల | సి | ■ | వి | మా | న | ము |
| షా | ■ | ■ | ■ | క | సి | ■ | ష్టి |
| | వ | ము | ■ | ట | క | అ | ■ |
| ము | ల్లె | ■ | జిం | క | ■ | క్క | ■ |
| ■ | ■ | ధ | ■ | వి | ప్ల | ■ | మ |
| ద్రు | ■ | బా | కా | ■ | మె | ర | క |
| వృ | హ | ■ | న | స | ■ | జ | ర |
| డు | స | ■ | ■ | మ | షి | ని | ■ |

**ఈ సమాధానంతో సరిపోయే సమాధానం రాసిన వారు ఎక్కువమంది ఉండడం వల్ల లాటరీ పద్ధతిలో పదిహేనుమంది పేర్లు తియ్యవలసి వచ్చింది. ఈ విధంగా గెలుపొందిన వారు :**

1. గీతాదేశాయ్, అనంతపూర్ 2. ఎల్. సత్యవతి, కొత్తగూడెం 3. బి. సత్యశ్రీ, రాజోలు 4. ఎస్ ఏ. లక్ష్మిదేవి, బెంగళూరు 5. ఆర్. సీతాదేవి, తణుకు 6. జి. పట్టమ్మాళ్, పలాస 7. జి. జానకిరాముడమ్మ, బరంపురం 8. ప్రత్యూష, మద్రాసు 9. కె. వి. నాగమణి, మదనపల్లె 10. ఎం. లావణ్యకుమారి, కర్నూలు 11. ఏ. రాధ, గుంటూరు 12. ఎం. ఇందిర, ఆదోని 13. ఏ. మణి. గోపాలరావు, విశాఖపట్నం 14. పి. లక్ష్మి, హైద్రాబాదు 15. జి. విజయచాముండేశ్వరి, పెద్దాపురం.

**బహుమతి మొత్తం రూ. 150 లు వీరికి సమానంగా పంచి అందజేస్తున్నాము.**

**వీరు కాక సరైన సమాధానం రాసిన తక్కినవారు:**

1. డి. ప్రేమలతాదేవి, కర్నూలు 2. సిహెచ్. సువర్చల, కోసూరు 3. జి. సీతారామమ్మ, బరంపురం 4. వి. సావిత్రి, ద్వారపూడి 5. కె. అండాళ్, తణుకు 6. పి. రుద్రమదేవి, తిరుపతి 7. బిహెచ్. ఎల్. యశోధర, విజయవాడ 8. పి. లలితా పరమేశ్వరి, గుంటూరు 9. ఏ. విజయలక్ష్మి, గిద్దలూరు 10. జి. లక్ష్మిదేవి, బైరెడ్డిపల్లి 11. ఎమ్. రమాదేవి, హైద్రాబాదు 12. వి. లలితాశివజ్యోతి, కొత్తపేట 13. ఏ. కోటిరత్నం, తెనాలి 14. డి. భాగ్యలక్ష్మి, ఖమ్మం 15. పి. జానకి, రాజమండ్రి 16. ఆర్. విజయలక్ష్మి, మద్రాసు 17. టి. లలితాదేవి, నర్సారావుపేట 18. పి. వి. కమల, పొణ్యం 19. కె. ఇందిర, ముంగండ 20. పి. నాగమణి, నందికొట్కూరు 21. పి. అంజమ్మ, బోర్లం 22. పి. సుబ్బరత్నం, కడప 23. జి. ప్రేమకుమారి, మద్రాసు 24. హెచ్. దేవసేన, ఉండవెల్లి 25. ఎమ్. ఎస్. శైలజ, రుద్రూరు 26. ఏ. శ్యామల, బోర్లం 27. పి. ఆదిత్యలక్ష్మి, తాడేపల్లిగూడెం 28. సిహెచ్. అనసూయ, మామిళ్ళగూడెం 29. వి. జె. నయమా, నల్గొండ 30. కె. వరలక్ష్మి, హైద్రాబాదు 31. పి. ఆండాళ్, పాల్వంచ 32. వై. లక్ష్మినరసమ్మ, కలకత్తా 33. కె. పద్మ, చన్‌గోమల్ 34. కె. పద్మావతి, హైద్రాబాదు 35. ఎస్. శేషారజనీదేవి, చల్లపల్లి 36. కె. సరస్వతి, హైద్రాబాదు 37. డి. శ్యామల, రాజమండ్రి 38. సి. శ్రీలక్ష్మి, నెల్లూరు 39. ఎస్. టి. వసుమతి, హైద్రాబాదు 40. జి. కన్నతల్లి, బరంపురం 41. పి. అనసూయ, విజయవాడ 42. శ్రీమతి, శ్రీరామసాగర్ ప్రాజెక్టు 43. ఎం. రాధ, కొత్తగూడెం 44. ఎ. నాగమణి, విజయవాడ 45. ఎ. లక్ష్మితులసి, నందివెలుగు 46. కె. కామేశ్వరి, కోలారు 49. కె. సుధ, కాకినాడ.

తాలూకు మువ్వలు, శరీరం మీద దేవతా వస్త్రాలు. ఆ నీలం నైలాన్ చీర మీద కుట్టి వున్న తెల్ల చెమికీ పూలు, డిమ్ లైట్ల వెలుగులూ నీలాకాశం మీద మెరుస్తున్న నక్షత్రాల్లా మిల మిల లాడు తున్నాయి. అదే రంగు బ్లౌజుకూ చీరకూ మధ్య నాలుగంగుళాల వెడల్పున కన్పిస్తున్న పచ్చటి వీపు, ఆకాశంలో తళుక్కున మెరిసే మెరుపులా వుంది. ఆమె రూపులోని తీక్షణత కళ్ళకు బాధను కలిగిస్తుంది. కాని ఈ మెరుపు వెన్నెలలో స్నానం చేసి తన తీక్షణతను పోగొట్టుకున్నట్టుగా వుంది. కళ్ళకు హాయిని గొలుపుతున్నది.

ఆమె వీపు కదలికను బట్టి ఆమె నవ్వుతున్నట్టుగా గ్రహించాడు పీయూష్. అతను...ఆమె పక్కన ఉన్న అతను, గుండ్రంగా ఉన్నాడు. పొట్టిగా ఉన్నాడు. అతని బట్టతల నిగ నిగలాడు తోంది. అతని ముఖం కూడా బాగా తాగడంవల్ల నిగారింపుగా ఉంది. అతను ఏదో అంటున్నాడు. ఆమె నవ్వుతోంది.

పీయూష్‌కు ఆమెను దగ్గరగా చూడాలని ఉంది. ఆమె మాలకాదని తేల్చుకోవాలని ఉంది. లేచాడు, వాళ్ళ బల్లముందుకు వెళ్ళాడు.

"హల్లో! మిమ్మల్నెక్కడో చూశాను." అన్నాడు అతనితో.

అతను పీయూష్ ముఖంలోకి చూసాడు. ఏదో గుర్తు చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. నున్నగా ఉన్న తలమీద ఎడం చేత్తో తడుముకోసాగాడు.

పీయూష్ ఆమె ముఖంలోకి చూసాడు. ఆమె కూడా అతని ముఖంలోకి చూసింది. చటుక్కున తలవంచుకొని ముందున్న విస్కీగ్లాసును ఎత్తి సిప్ చెయ్యసాగింది.

"నాకు గుర్తు రావడంలేదు. పొరపడి ఉంటావు." అని అతను ఆమెనే గమనిస్తూ నిలబడి ఉన్న పీయూష్ కేసి చూసాడు.

"ఏయ్ మిస్టర్? ఏమిటలా చూస్తావ్?" అన్నాడు అతను.

ఆమె తలెత్తింది.

ఆమె కళ్ళల్లో మత్తుకంటే విషాదం ఎక్కువగా ఉంది. ఏదో అనాలన్నట్టు పెదవులు కదిపింది. తల తిప్పుకొన్నది. సిగరెట్ వెలిగించే ప్రయత్నంలో పడింది.

"విన్నేనయ్యా!"

"ఈమెను ఎక్కడో...."

"చూసావ్? ఇంతకుముందు నన్ను ఎక్కడో చూశానన్నావ్. ఇప్పుడామెను చూశానంటున్నావ్. నీకు కొద్దిగా పిచ్చి ఉందా?" అన్నాడు అతను.

పీయూష్‌కు అతనిమాటలు విన్పించలేదు.

"నీ పేరేమిటి?" ఆమెను గుచ్చిగుచ్చి చూస్తూ అడిగాడు.

ఆమె సిగరెట్ పొగను విలాసంగా ఊదింది. యాష్‌ను ట్రేలో దులిపింది.

"ఏయ్ మిస్టర్ ఆమె పేరు ఏదైతేనీకేం? నిన్ను వాడు పంపించాడా? బేరర్!" బేరర్‌ను పిల్చాడు.

"డియర్ డోంట్ వర్రీ." అన్నది ఆమె తాపీగా.

"వాడు నీ మొగుడ్ని అంటూ వచ్చాడు. వీడేమంటాడో!"

"ప్లీజ్ గురూ!" అతని చేతిమీద చెయ్యి వేసింది. అతను నీరు కారిపోయాడు.

"మీకు ఈయన గురువా?"

"కాదు. ఇతని పేరు గురునాధం." సిగరెట్ పొగ వదిలి తలెత్తకుండానే అన్నది.

"నీ పేరు?"

"పేరులో ఏముంది? ఏ పేరైతేనేం? ఏ పేరుతో పిల్చినా పలుకుతాను, ఎక్కువ మంది హసీనా అంటారు. స్వీటీ, లల్లీ, లిల్లీ, గులాబీ.... ఎవరికిష్టమైన పేర్లతో వాళ్ళు పిలుస్తూ ఉంటారు. నువ్వూ నీ కిష్టమైన పేరుతో పిలవొచ్చు." చేతులోని సిగరెట్‌ను యాష్ ట్రేలో పడేసింది.

"అబద్ధం. నీ పేరు మణి. అదే మణి మాల,

రమేశ్ భార్యవు.''

"హసీనా ఎవరి తను? ఏమిటీ న్యూసెన్సు?'' గురునాధం విసుక్కున్నాడు.

"నాకు తెలియదు డియర్. పాపం! ఎవరో మతి చెలించినవాడై ఉండాలి.''

"షటప్! నీకే పిచ్చెక్కింది. లేకపోతే ఇలాంటి నీచమైన జీవితానికి....''

"హసీనా వీడ్ని నీ మొగుడే పంపించి నట్టున్నాడు. వాడికి పట్టిన గతే వీడికీ....''

"ఏయ్ గురవయ్యా. పళ్ళు దగ్గిరపెట్టుకొని మాట్లాడు. ఈమెతో నేను మాట్లాడాలి.'' అని ఆమెకేసి చూస్తూ "మణీ నిజంగా నన్ను గుర్తు పట్టలేదా?''

ఆమె పక్కున నవ్వింది.

గాజు గ్లాసు గచ్చుమీద పడి పగిలినట్టుగా ఉంది ఆ నవ్వు అతని చెవులకు.

"పగిలింది గ్లాసు కాదు. ఆమె గుండె.'' అనుకొన్నాడు పీయూష్.

"నిజంగానే నీకు మతి చెలించింది. ఇంతకు ముందే ఒకడొచ్చి నేను తన పెళ్ళాన్ని అన్నాడు. ఇదే పేరుతో పిల్చాడు.'' మరో సిగరెట్ వెలిగించు కొంటూ నిర్లక్ష్యంగా అన్నది ఆమె.

పీయూష్‌కు కొంచెం జంకుగా అన్పించింది. నిజంగా ఈమె ఆమె కాదేమో? ఆమె మెడకేసి చూశాడు. కుడిపక్కన పెసర బద్దంత నల్లటి పుట్టుమచ్చ—నో డౌట్—ఆమే. బ్లఫ్ చేస్తోంది.

"వెళ్దాంలే డియర్!'' అంటూ గుర్నాధం లేచాడు.

ఆమె కూడా లేచినిలబడింది.

ఒక్క క్షణం పీయూష్ ముఖంలోకి చూసి కళ్ళు దించుకొన్నది. ఆ కళ్ళల్లో ఎంతో ఆవేదన. ఆ ముఖంలో ఎంతో ఆక్రోశం. ఏదో చెప్పాలనే ఆరాటం ఆ పెదవులమీద. ఏదో నిస్సహాయత ఆమె విడిచిన నిట్టూర్పులో.

"మణీ! నేను పీయూష్‌ను.''

"పేరు బాగుంది.'' నిర్లిప్తంగా అన్నది.

"పద'' అంటూ గుర్నాధం రెండడుగులు వేశాడు. ఆమె అతని వెనకే ఒక అడుగు వేసింది. పీయూష్ చటుక్కున ఆమె చేతిని పట్టుకొన్నాడు.

"ఏమిటీ జబర్దస్తీ నా చెయ్యి వదులు'' గింజు కున్నది.

కాని అతని పట్టు విడిపించుకోలేకపోయింది.

"ప్లీజ్ మణీ! గుర్తులేనట్టు నటించకు. ఆ రోజు నువ్వు కృష్ణాబారేజ్ దగ్గిర ఆత్మహత్య చేసుకోబోతుంటే.''

"నువ్వు రక్షించానంటావు? అవునా?''

"అనడంకాదు రక్షించాను. మా ఇంటికి తీసు కెళ్ళాను.''

"గుడ్ జోక్!''

"జోక్ కాదు అక్షరాల సత్యం.''

"ఇదుగో అబ్బాయ్ ఆఁ సారీ...నీ పేరు ఏమ న్నావ్? పీయూష్‌గదూ? పేరు బాగుంది. అంత కంటే నువ్వు మరీ బాగున్నావు. మతే పాపం సరిగా లేనట్టుంది. మంచి సైకియాట్రిస్టుకు చూపించు. డియర్ పద!'' గురునాధంవైపు తిరిగి అన్నది.



వానలో తడిసినప్పుడు-ఒకోసారి చేతి గడియారంలో నీటిచుక్కలు ప్రవేశించే ప్రమాదం వుంది. వెంటనే ఆ నీటిని తీసివేయకపోతే, గడియారం తుప్పు పట్టవచ్చు. అందువల్ల - మీరేం చేస్తారంటే, గడియారాన్ని వెలిగే బల్బు దగ్గర ఓ పది నిమిషాలు వుంచితే, అందులో వున్న నీరు ఆవిరైపోతుంది. ఆ తర్వాత గడియారం తుప్పు పట్టే ప్రమాదమే వుండదు!

—కె. పి. రాజం

"నువ్వు వెళ్ళడానికి వీల్లేదు'' రెండు భుజలూ నొక్కిపట్టి కుర్చీలో కూర్చోబెట్టాడు పీయూష్.

హసీనా అసహనంగా గురునాధం కేసి చూసింది.

"ఏయ్ మిస్టర్! మర్యాదగా వెళ్ళిపో.''

"పోకపోతే?''

"మక్కెలు విరగతన్నించి బయట పారేయించ గలను జాగ్రత్త.''

ఈ గొడవ విని ఇద్దరు బేరర్లూ, మానేజరూ వచ్చారు.

"సర్! ఇతను కూడా వాడి తాలూకే. వాడ్ని బయటికి నెడ్తున్నప్పుడు వచ్చాడు. వాడితో ఏదో మాట్లాడాడు కూడా'' ఒక బేరర్ అన్నాడు.

"వీడ్ని కూడా నాలుగు తన్ని బయటికి నెట్టండి'' అన్నాడు గుర్నాధం.

"చల్‌రే చల్! సాలా కహాఁకీ!''

"ఏం కూశావ్?'' పీయూష్ బేరర్ చొక్కా పట్టుకొన్నాడు.

"నువ్వాగరా అంజీ! సర్! మీరు మర్యాదస్తులుగా కన్పిస్తున్నారు. ఇలా చెయ్యడం బాగా లేదు'' అన్నాడు మేనేజర్.

"నాతో వస్తావా లేదా?'' అడిగాడు హసీనాను పీయూష్.

"నీతో ఎందుకొస్తుందిరా? ఈ రాత్రికి మూడు వందలిచ్చి బుక్ చేశాను?'' అన్నాడు గుర్నాధం.

పీయూష్ జేబులోనుంచి తీసి ఐదు వందల రూపాయల నోట్లు అతని మీదకు విసిరాడు.

"ఇక పో! లేదా నా చేతిలో చస్తావ్?''

"ఏమే! మాట్లాడవేం? ఎవరు వీడు'' గుర్నాధం గుర్రుగా చూస్తూ అన్నాడు.

"ఏమేగీమే అన్నావంటే పళ్ళు రాలగొడ్తాను.''

"సర్! మీరు బయటికెళ్ళి కొట్టుకోండి. ఇక్కడ గలాటా జరగడానికి వీల్లేదు'' మేనేజర్ అరిచాడు.

అప్పటికే అక్కడ బేరర్స్ అంతా చేరారు.

కస్టమర్స్ కళ్ళన్నీ వీళ్ళమీదే ఉన్నాయ్.

"లే! పద!'' పీయూష్ హసీనా చెయ్యి పట్టు కొని బరబర బయటికి లాక్కెళ్ళడానికి ఉద్యమించాడు.

"చూస్తారేంరా? వాడ్ని బయటికి నెట్టండి'' అరిచాడు గురునాథం.

బేరర్స్ ముందుకు వచ్చారు.

"ఇతను నాకు కావాల్సినవాడే మీరు వెళ్ళండి. నేను ఇతనితో వెళ్ళిపోతున్నాను.'' అంటూ హసీనా పీయూష్‌తో బయటికి వెళ్ళడానికి సిద్ధం అయింది.

అందరూ స్థాణువుల్లా నిలబడిపోయారు.

"నన్ను అవమానించి ఈ ఊళ్ళో ఎలా ఉంటావో చూస్తానే'' గురునాధం గుర్రుమన్నాడు.

"నోరు ముయ్!''

"ప్లీజ్ పీయూష్ అతనితో తగాదావద్దు. పద'' అంటూ హసీనాయే ఈసారి పీయూష్ చెయ్యి పట్టుకొని బయటకు లాక్కెళ్ళింది.

ఇద్దరూ కారులో కూర్చున్నారు. కారు బయలుదేరింది. కొద్ది నిముషాలు ఎవరూ మాట్లాడ లేదు.

"మణీ!"

"హసీనా అను ఇప్పుడు నేను మణినికాదు" ఆమె కంఠంలో దుఃఖం లేదు. సంతోషంలేదు.

"నువ్వు ఎప్పటికీ నాకు మణివే."

ఆమె అదోలా నవ్వింది.

"ఎక్కడ ఉంటున్నావ్?" అడిగాడు పీయూష్.

"గాంధీనగర్ లో."

కారు గాంధీనగరం వైపుకు పోతున్నది. ఇద్దరూ మౌనంగా ఉన్నారు. ఇద్దరికీ ఎన్నెన్నో మాట్లాడాలని ఉంది. అయినా ఏమీ మాట్లాడలేక పోతున్నారు.

"అదుగో ఆ వీధి చివర ట్యూబ్ లైటు దగ్గర కన్పిస్తున్న ఇల్లే" అన్నది.

కారు ఆగింది.

ఆమె లోపలకు నడిచింది. అతన్ని రమ్మన లేదు. అతను కారు లాక్ చేసి వెనకే వెళ్ళాడు. ఆమె బెల్ కొట్టింది. ఓ పాతికేళ్ళ యువతి తలుపు తెరిచింది.

"రెండు టీ పెట్టు" అన్నది హాల్లో ఉన్న సోఫాలో కూలబడి.

పీయూష్ కూడా ఎదురుగా సోఫాలో కూర్చున్నాడు.

ఆ హాలూ – ఆ ఇల్లూ – ఆ హాల్లో ఉన్న వస్తువులూ ఆమె ఆర్థిక స్తోమతను తెలియ జేస్తున్నాయి.

"ఈ ఇల్లు స్వంతమా?"

"కాదు – అద్దె ఇల్లు."

"మణీ ఇంత నీచమైన జీవితాన్ని ఎంచుకుంటా వని కలలో కూడా అనుకోలేదు." పీయూష్ బాధపడుతూ అన్నాడు.

"మణి! మణి! ఆ పేరు మర్చిపోయి చాలా కాలం అయింది. ఆ పేరుతో పిల్చి నన్ను బాధ పెట్టకు. హసీనా అనే పిలువు."

"ఇక నుంచి నువ్వు మణివే. మణిగానే జీవిస్తావు." అతని కంఠం దృఢంగా పలికింది.

మణి అతని ముఖంలోకి లోతుగా చూసింది.

"పీయూష్ నాకీ జీవితం చాలా బాగుంది. ఈ రోజు నాకు దేనికీ తరుగులేదు. ఇదంతా నీ చలవే."

"ఆ రోజు నువ్వు నన్ను రక్షించకపోతే నేను ఈనాడు ఇంత సుఖంగా...."

"ఇది సుఖమా? ఇలా బ్రతుకుతావని ఆరోజే నేను ఊహించగలిగితే నిన్ను రక్షించే వాడ్నేకాదు."

హసీనా అదోలా నవ్వింది.

"నా మీద కోపంతోనేగా ఇలా చేశావ్?"

"నీ మీద కోపం ఎందుకూ?"

"నిన్ను రక్షించాను. కాని నీకు ఆశ్రయం ఇవ్వలేకపోయాను."

"అదంతా ఓ పీడ కలలా మర్చిపో."

"ఎలా మర్చిపోగలను? ఆనాడు నువ్వు పెట్టిన భిక్షతోనే నేను ఇంత వాడ్ని అయ్యాను."

"అదేమిటి?" ఆమె ఆశ్చర్యంగా అడిగింది.

"నువ్వు ఇల్లు విడిచి వెళ్ళిపోతూ నీ నగలన్నీ వదిలేసి వెళ్ళావు. వాటితోనే ఇంత వాడ్ని అయ్యాను."

"నాకు చాలా సంతోషంగా ఉంది పీయూష్!"

"నాకు మాత్రం చాలా బాధాకరంగా ఉంది."

"ఎందుకూ? నేను చాలా హాయిగా జీవిస్తున్నాను."

"ఇది కూడా ఒక జీవితమేనా? అసలు నువ్వు ఈ జీవితంలోకి ఎలా ప్రవేశించావ్ మణీ?"

అంతలో వంట మనిషి రెండు కప్పులతో టీ తెచ్చి పెట్టింది.

ఒక కప్పు పీయూష్‌కు అందించి రెండో కప్పు తను తీసుకుంది.

ఇద్దరూ మౌనంగా టీ తాగారు. ఆమె సిగరెట్ వెలిగించింది.

"మీ అమ్మగారు బాగున్నారా?"

"చనిపోయి మూడేళ్ళయింది."

"పెళ్ళి చేసుకొన్నావా?"

"ఆఁ. ఒక కొడుకు కూడా...."

"ఏం చేస్తున్నావ్?"

"నువ్వు వదిలేసిన నగలు అమ్మి మందుల షాపు పెట్టాను. బాగానే కలిసి వచ్చింది. ఊరికి దూరంగా స్థలాలు కొన్నాను. వాటిని అమ్మాను. ఒక బట్టల షాపు కూడా పెట్టాను. నా భార్య రెండు లక్షల కట్నంతో వచ్చింది. ఇదంతా నీ చలవే. ఇక నీ గురించి చెప్పు." అన్నాడు పీయూష్ ఆమె ముఖంలోకి చూస్తూ.

[సశేషం]


**వనిత**

**చందాదారులుగా చేరండి!**
**ఒక సంచిక ఉచితంగా పొందండి!!**

వనితలకు ఉపయుక్తమైన అనేక విషయాలను ప్రస్తావిస్తున్న ఏకైక స్త్రీ జన మాస పత్రిక

**వనిత**

చందాదారులుగా చేరి ప్రతి నెలా మీ చెంతకే చేరేలా చేసుకోండి. అందులోనూ ఇప్పుడు మరొక సదుపాయం. మామూలుగా సం॥ర చందా రూ. 30లు అయితే జనవరి 30 ('84) లోగా చందాదారులుగా చేరే వారు రూ. 27-50 పైసలు మాత్రం పంపితే చాలు. అంటే ఒక సంచిక ఉచితంగా పొంద బోతున్నారన్న మాట.

ఆలశించకండి. త్వరగా ఈ క్రింది కూపన్ పూర్తి చేసి మని ఆర్డర్ ద్వారాగానీ, డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారాగానీ రూ. 27-50 జనవరి 30వ తేదీలోగా పంపి చందాదారులుకండి. నెలనెలా వినోదాన్నీ, విజ్ఞానాన్నీ, వికాసాన్నీ మీ చెంతకే రప్పించుకోండి.

గమనిక: ఉగాది (ఏప్రిల్ '84) సంచిక నుంచి ప్రతులు పంపబడతాయి.

**వనిత**
పబ్లికేషన్స్ మేనేజర్, చందమామ బిల్డింగ్స్, వడపళని,
మద్రాసు-600026

పేరు ____________

చిరునామా ____________

____________

దీనితోపాటుగా రూ. 27-50 పైసలకి మనీ ఆర్డర్ రశీదు/ డిమాండ్ డ్రాఫ్ట్ జతపరుస్తున్నాము.